ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

ఆదివారం, 19.04. 2026






రాస్తారోకో..5



గ్రామాలకే వస్తా. 3



రైతు భరోసా 2



ప్రత్యేక తరగతులు 6




రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

# పకడ్బందీగా సంక్షేమ వారం

**కరీంనగర్ బ్యూరో, విజన్ ఆంధ్ర:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

**ఆదర్శంగా నిలుద్దాం..జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లిప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో శనివారం సాయంత్రం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం విజయవంతం చేయడంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించాలని స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడదామని పేర్కొన్నారు రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ వారాన్ని కరీంనగర్ జిల్లాలో అత్యద్భుతంగా నిర్వహించి రాష్ట్రంలోని ఆదర్శంగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే డిపిఓ జగదీశ్వర్ పీడీ హౌసింగ్ శ్రీనివాస్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుమలరావు బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ డిటిడిఓ సంగీత జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి 7



## రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలి

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

మంథని ఏప్రిల్-18(విజన్ ఆంధ్ర)

కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల కార్యక్రమం ఏర్పాట్లపై శనివారం మంథని క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీక అని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలను విభజించి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి కోరారు.ఈ సమావేశంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం. పాలకుర్తి మండలాల అధ్యక్షులు,గౌరవ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాళాల్లో చెత్త వేస్తే రూ.500 ఫైన్

**మేయర్ మహంకాళి స్వామి**



రామగుండం ప్రతినిధి:
ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను మేయర్ మహం కాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, మున్సిపల్ అధికారులతో కలిసి నిర్వహించారు. కార్పొరేటర్ మార్కపురి సూర్య నేతృత్వంలో జరిగిన ఈ పర్యటనలో డివిజన్‌లోని ప్రధాన నాళాలు, శానిటేషన్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రామగుండాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రతిరోజూ ఉదయం మేయర్ డివిజన్ల బాట పడుతున్నారని, నాళాల శుద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. నాళాల్లో చెత్త వేస్తే 500 రూపాయల జరిమానా విధిస్తామని మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా శానిటేషన్ వ్యవస్థపై దృష్టి సారించి నాళాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. రామగుండం పునర్నిర్మాణంలో, అభివృద్ధిలో ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని, నాళాల్లో చెత్త వేయకుండా ఇతరులను కూడా వారించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. రామగుండం కార్పొరేషన్‌ను అందమైన నగరంగా తీర్చిద్దడమే తన ధ్యేయమని, 41వ డివిజన్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బేతిగల్ గ్రామంలో విషాదం

### మాసాడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు



వీణవంక: ఏప్రిల్, 18, విజన్ ఆంధ్ర

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాసాడి మాధవ రావు కుమారుడు మాసాడి శ్రీధర్ రావు అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ విషాద ఘటనపై పలువురు ప్రముఖులు కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, సీనియర్ పాత్రికేయులు రజాక్, పాపారావు, సాగర్, తదితరులు మాసాడి మాధవ రావు కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. శ్రీధర్ రావు మరణం కుటుంబానికి తీరని లోటని, ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు. యువకుడి అకాల మరణం బేతిగల్ గ్రామాన్ని విషాదంలో ముంచింది

## మహిళా గౌరవంపై ముదిరిన రాజకీయ పోరు

**కందుల సంధ్యారాణి**



రామగుండం ప్రతినిధి:
ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)

బీజేపీ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కందుల సంధ్యారాణి, ఇతర మహిళా నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన నిరసన కార్యక్రమం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.....మహిళా రిజర్వేషన్ బిల్లుకు గతంలో అడ్డుపడింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. లోక్‌సభ సాక్షిగా మహిళల పట్ల కాంగ్రెస్ నాయకత్వం చూపిన వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ మహిళల హక్కుల విషయంలో సరైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మహిళల సామర్థ్యాన్ని తగ్గించి చూస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ఆమె తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలకు అనేక అవకాశాలు కల్పించబడినట్లు చెప్పారు. బీజేపీ ప్రభుత్వం మహిళల గౌరవం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం మహిళా అంశాలను వాడుకుంటోందని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు. మహిళల గౌరవం కాపాడటంలో బీజేపీ ముందుంటుందని వారు నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ ఘటన స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది

## టీజీ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రత్యేక క్లాసులు

రామగుండం ప్రతినిధి:
ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)

లింగాపూర్ టీజీ మోడల్ స్కూల్ ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది అని ప్రిన్సిపల్ సదానందం ప్రకటనలో వివరాలను వెల్లడించారు. ఈ తరగతులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు క్రమం తప్పకుండా జరుగుతాయి. అమ్మాయిల కోసం హాస్టల్ వసతిని, అబ్బాయిల కోసం మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించారు.మరోవైపు ఏప్రిల్ 19 ఆదివారం రోజున పాఠశాలలో వివిధ తరగతులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆరవ తరగతి కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, రెండు కేంద్రాలలో పరీక్ష ఉంటుంది. 7 నుండి 10 తరగతుల ఖాళీ సీట్ల కోసం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ పి. సదానందం తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరుతోంది

## మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలి

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



రామగుండం ప్రతినిధి:
ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి శనివారం 5 ఇంక్లైన్ ప్రాంతంలో పర్యటించారు. హిందూ, క్రిస్టియన్ మతాల శ్మశాన వాటిక ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని ఇద్దరు నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని వర్గాల వారికి సమానంగా ఉపయోగపడే విధంగా శ్మశాన వాటికను నిర్మించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. మరణానంతర కార్యక్రమాలకు అవసరమైన అన్ని వసతులు ఈ స్థలంలో ఉండాలని పేర్కొన్నారు. మేయర్ మహంకాళి స్వామి కూడా స్థలాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు. ఈ శ్మశాన వాటిక ఏర్పాటుతో స్థానికుల చిరకాల డిమాండ్ నెరవేరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థల పరిశీలన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి అతి త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా అన్ని మతాల వారికి ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని నేతలు హామీ ఇచ్చారు.

## లివర్ సమస్యలకు ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదు




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 18.

లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్‌తోనే వస్తాయనే అపోహ ప్రజల్లో ఉందని.ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదని. లివర్ డ్యామేజ్ అవు తుందని మెడివకర్ వై ద్యులు అన్నారు.వరల్డ్ లివర్ డేను శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... రెగ్యులర్‌గా ఆల్కహాల్ సేవించడం వల్ల స్లోగా లివర్ డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు.కల్తీ ఆహారం, కల్తీ నూనెల కారణంగా కూడా లివర్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కోవిడ్ తర్వాత శరీరంలో ఏ చిన్న సమస్య వచ్చినా.చాలా మంది వెంటనే పారాసిటమాల్ మాత్రలను ఆశ్రయిస్తున్నారని.తాత్కాలిక ఉపశమనం ఇచ్చే ఈ మందులు,చాలా మందికి రోజువారీ అలవాటుగా మారి పోతున్నాయన్నారు.పారాసిటామల్ డోస్ ఎక్కువైనా లివర్‌పై ప్రభావం చూపుతుందన్నారు. అయితే, వైద్యుల పర్యవేక్షణ లేకుండా దీర్ఘకాలంగా ఏ మందులు వాడినా ఆరోగ్యానికి హానికరమేనని సూచించారు. నిరంతర అలసట, కండరాల క్రాంప్స్, తల తిరగడం, గుండె దడ, చేతులు లేదా కాళ్లలో మొద్దుబారటం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.కడుపు ఆరోగ్యాన్ని కాపాడితే.లివర్ ఆరోగ్యాన్ని కూడా కాపాడినట్లే అన్నారు.కొన్ని క్యాన్సర్ల వల్ల కూడా లివర్ డ్యామేజి అయ్యే ప్రమాదం ఉందని,చెట్ల మందులు,పసర్లను నమ్ముకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు.వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒబెసిటీ కారణంగా ఫ్యాటిలివర్ సమస్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ఫ్యాటి లివర్‌కు చికిత్స సాధ్యమేనని వెల్లడించారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయవముగా లివర్ పనిచేస్తుందని.లివర్‌ను కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు.మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్తీషియా డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు



## ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం..

వేములవాడ అర్బన్ ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర )

వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల శాఖ అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా బిల్లుకు వ్యతిరేకంగా స్పందించిన ఇండియా కూటమిపై నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో మహిళా సాధికారతకు అత్యంత కీలకమైన మహిళా బిల్లును అడ్డుకోవాలని చూడటం శోచనీయమని మండిపడ్డారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తుంటే, ప్రతిపక్ష కూటమి అనవసర రాజకీయాలతో అడ్డుతగులుతోందని విమర్శించారు. మహిళా వ్యతిరేక ధోరణిని వీడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ?అనంతరం నంది కమాన్ వద్ద ఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా బిల్లుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు

## ఏఐ వినియోగంతో ప్రభుత్వ పనితీరు వేగవంతం



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-18(విజన్ ఆంధ్ర)

జిల్లాలో నిర్వహించిన ఏఐ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత వినియోగంతో ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి అధికారి, సిబ్బంది అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను దైనందిన విధుల్లో అమలు చేయాలని, కేవలం హాజరు పరిమితంగా కాకుండా ఫలితాలు కనిపించేలా పనిచేయాలని అన్నారు. సాంకేతికత ద్వారా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, వేగంగా ప్రజలకు అందించవచ్చని పేర్కొంటూ, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ ,సంబంధిత అధికారులు,అన్నీ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు

## దళిత రత్న అవార్డు అందుకున్న నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

వేములవాడ ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)



హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం--2026 సందర్భంగా దళిత, బహుజన మరియు ప్రజా ఉద్యమాలలో గత 16 సంవత్సరాలుగా సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా దళిత నాయకుడు నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడలో అంబేద్కర్ జేఏసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నీరటి శ్రీనివాస్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాక్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొని నీరటి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు.

## గోదావరిఖనిలో కొత్త రోడ్లకు శ్రీకారం

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)



రామగుండం నియోజకవర్గంలోని ఆర్జీ-1 ఏరియా పరిధిలో జవహర్ నగర్ నుండి పరశురాం నగర్ 5 ఇంక్లైన్ వరకు చేపట్టనున్న రోడ్ల విస్తరణ పనులకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ సమక్షంలో భూమి పూజ చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. సింగరేణి సంస్థ అందించిన రూ. 2.5 కోట్ల నిధులతో ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోంది. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ, కాలనీలలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనదారుల సౌకర్యార్థం ఈ రోడ్ల విస్తరణకు సింగరేణి యాజమాన్యం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఈ రోడ్ల పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, రాబోయే మూడు నుంచి నాలుగు నెలల కాలంలో నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కాలనీల రూపురేఖలు మార్చేలా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే చొరవ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, సింగరేణి అధికారులు, డిజియం సివిల్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి గ్రామాలకే వస్తా...

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**




ధర్మారం ఏప్రిల్-18(విజన్ ఆంధ్ర)

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి గ్రామాలకే స్వయంగా వస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సుమారు రూ.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శంకుస్థాపన చేసి, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమాట్లాడుతూ, ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ఎర్రగుంటపల్లిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మారం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసి, 75 శాతం ట్రైబల్ విద్యార్థులకు, 25 శాతం ఇతర వర్గాలకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని, ఇది యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే 23 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు, ఒకరికి షాదీ ముబారక్ చెక్కు, పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు,డి.సి.ఓ.శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల శాఖ శ్రీనాథ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు

## జనగణన పనులను సమయానికి పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



జూలపల్లి ఏప్రిల్-18(విజన్ ఆంధ్ర)

జనగణన 2027 కార్యక్రమాన్ని సమయపాలనతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జూలపల్లి, ధర్మారం మండలాల ఎంపీడీవో కార్యాలయాలలో జనగణన ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్.ఎల్.బీ) నిర్ధారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి 300 ఇళ్లకు లేదా 800 జనాభాకు ఒక హెచ్.ఎల్.బీగా విభజించి ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ధర్మారం మండలంలో మొత్తం 87 హెచ్.ఎల్.బీలు ఏర్పాటుచేసి, సిబ్బందిపై భారం పడకుండా సమానంగా పనులను కేటాయించినట్లు చెప్పారు. ప్రతి హెచ్.ఎల్.బీని మ్యాప్‌లో స్పష్టంగా గుర్తించి, ఆధునిక సాంకేతికత వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఈసారి జనగణనలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలియజేసి, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. కనీసం 20 శాతం మంది ఈ విధానం ద్వారా వివరాలు అందిస్తే ఫీల్డ్ సిబ్బందిపై భారం తగ్గుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుంచి ప్రారంభమవుతుందని, ప్రతి ఇంటి నుంచి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వేలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో నిరంతరం అప్డేట్ చేస్తూ, డేటా ఎంట్రీలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జనగణన కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని, నిర్లక్ష్యం అస్సలు సహించబోదని హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో ఎంపీడీవోలు, తహసిల్దారులు, పంచాయతీ కార్యదర్శులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఇన్సెంటివ్ రికవరీ నిర్ణయం ఉపసంహరణకు ఆవునూరు డీసీసీ బ్యాంక్ ఉద్యోగుల నిరసన




విజన్ ఆంధ్ర,ముస్తాబాద్

డీసీసీ బ్యాంక్ ఉద్యోగులకు మంజూరు చేసిన ఇన్సెంటివ్‌ను తిరిగి రికవరీ చేయాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ మండలం ఆవునూరు డిసిసి బ్యాంకు ఉద్యోగులు శాఖ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ శర్మ ఇచ్చిన పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, బ్యాంకు వ్యాపారాభివృద్ధి కోసం సమయానికి అతీతంగా అహర్నిశలు కృషి చేసినందుకు పాలకవర్గం మరియు అధికారుల ఆమోదంతో 2023--2024 మరియు 2025 సంవత్సరాలకు గాను ఇన్సెంటివ్ మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే ఇటీవల టీజీసీఏబీ వారు ఆ ఇన్సెంటివ్‌ను రికవరీ చేయాలనే నిర్ణయం తీసుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉద్యోగులు తీసుకున్న ఇన్సెంటివ్‌పై ఆదాయపన్ను చెల్లించారని, ఇప్పుడు రికవరీ చేయడం వల్ల వారు రెండువిధాలుగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసనలను మరింత తీవ్రతరం చేసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
ఆదివారం, 19.04. 2026

# - రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్



ముస్తాబాద్ మండలంలో బీజేపీ నాయకులు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే "నారీ శక్తి వందన్ అధినియం"కు మద్దతుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించిందని ఆరోపిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ, దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33 శాతం ప్రాతినిధ్యం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఈ బిల్లు మహిళల సాధికారతకు దోహదం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడం ద్వారా మహిళల ఆశలను దెబ్బతీసిందని విమర్శించారు. గతంలో యూపీఏ పాలనలో మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుతం కూడా అదే వైఖరిని కొనసాగిస్తోందని ఆరోపించారు. మహిళలు రాజకీయంగా ఎదగకుండా అడ్డుకుంటోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, బాధ నరేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, కుడుకల జనార్దన్, కరెడ్ల రమేష్ రెడ్డి, నర్ర ప్రశాంత్, పున్నం అనిల్, పిట్ల రాజు, కాసారపు రవి, నవీన్, పల్లె తిరుపతి, యాదగిరి, కదిరే తిరుపతి తదితరులు మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణ ధ్వజం..
# మల్యాల వీధుల్లో కాషాయ రెక్కల రెపరెపలు!



మల్యాల, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):

మల్యాల మండల కేంద్రంలో జరగనున్న హిందూ సమ్మేళనం సందర్భంగా యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి యువకులు గ్రామ పెద్దలు ప్రజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని ఘనంగా నిర్వహించారు. తెల్ల చొక్కాలు ధరించి, కాషాయ పతాకాలతో "జై శ్రీరామ్" నినాదాలు చేస్తూ మల్యాల చుట్టూ ప్రక్క ల ఊర్లోలల్లో ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీ మల్యాల మార్కండేయ గుడి వద్ద ప్రారంభమై, ముఖ్య వీధుల మీదుగా తిరిగి సమ్మేళనం ప్రాంగణానికి చేరుకుంది. హిందూ ధర్మ పరిరక్షణ, సామాజిక ఐక్యత, యువతలో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు అలాగే రేపు మల్యాల అంగడి బజార్ లో జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి హిందువు తప్పకుండా రావాలని హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆహ్వానం అందిస్తుంది.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ

సారంగాపూర్ మండల న్యూస్:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలీం పాల్గొని, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కార్యదర్శులు, సర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయడం అవసరమని పేర్కొన్నారు. అలాగే ఈ డైరీ రోజువారీ పరిపాలన పనుల నిర్వహణలో, ప్రభుత్వ పథకాల అమలులో మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళా లోకానికి , దేశానికి ఏప్రిల్ 17 బ్లాక్ డే

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి....**



విజన్ ఆంధ్ర, హుజురాబాద్ (ఏప్రిల్ 18)

మహిళా లకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే, నారీ శక్తి వందన్ అధినియం బిల్లును కాంగ్రెస్ , ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని, ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని అయిన వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ ఓర్వ లేకపోయిందని ఘాటుగా విమర్శించారు.. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఏప్పుడు కూడా సహకరించిన పాపన పోలేదన్నారు. కాంగ్రెస్ మొదటినుంచి మహిళా వ్యతిరేకే అన్నారు. విపక్షాల అసలు స్వరూపం బయటపడిందని, మహిళలకు ద్రోహం చేస్తుంది ఎవరో దీంతో బహిర్గతమైందన్నారు. నారీశక్తికి పెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యలు చేయాలన్న ప్రధాని మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి మహిళా వ్యతిరేకత వైఖరిని బహిర్గతం చేసుకున్నయన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్లమెంటు సాక్షిగా మహిళా హక్కులను బాల రాయడం వారి ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. చారిత్రక బిల్లును అడ్డుకొని కాంగ్రెస్, ఇండియా కూటమి లు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్, మహిళల 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ ను దేశం ఎప్పటికీ క్షమించదని, ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ , ఇండియా కూటమి మహిళల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల విషయంలో ముసలి కన్నీరు కారుస్తున్నారని , అసలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరూ గ్యారెంటీలతో మహిళలను తీవ్రంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. తులం బంగారం, ప్రతినెల 2500, కళాశాల విద్యార్థినిలకు స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని, మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ కు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి కందుకల సర్పంచ్ ముప్పుమహేష్ జిల్లా కౌన్సిల్ నెంబర్ రావులవేణు జిల్లాకార్యవర్గసభ్యులు గంగిశెట్టిప్రభాకర్ పట్టణ కౌన్సిలర్లు పంజాలమనోజ్ కొండప్రశాంతిమురళి కొలుగూరి సుమలతసుమన్ తూర్పాటి లక్ష్మీదుర్గ

# కొండగట్టు అంజన్న ఆశీస్సులు
# తీసుకున్న హీరోయిన్ అనన్య నాగళ్ల

మల్యాల, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):



మల్యాల మండలం కొండగట్టులో ప్రముఖ సినీ నటి అనన్య నాగళ్ల శనివారం కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. ఆమె కథానాయికగా నటిస్తున్న 'లీసా' సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా, చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ఆమె స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అనన్య నాగళ్ల మాట్లాడుతూ.. కొండగట్టు అంజన్నను దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని, ప్రశాంతతను కలిగిస్తుందని తెలిపారు. కరీంనగర్ జిల్లాకు వచ్చిన ప్రతిసారీ తప్పకుండా స్వామివారిని దర్శించుకుంటానని ఆమె పేర్కొన్నారు. 'లీసా' సినిమా షూటింగ్ విజయవంతంగా పూర్తి కావడంతో, భవిష్యత్తులో సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అంతా కలిసి మొక్కులు చెల్లించుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర )

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం అమ్మక్కపేట్ గ్రామంలోని అంగన్వాడీ-1 కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహింపట్నం మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌కేజీ, యూకేజీ పూర్తి చేసి మొదటి తరగతికి వెళ్లే విద్యార్థులకు ప్రీ-స్కూల్ సర్టిఫికెట్లు, ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నపిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటలు, పాటలు, కథల ద్వారా విద్యాబోధన జరుగుతుందని, దీని వల్ల పిల్లల మేధస్సు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, హెల్త్ సూపర్వైజర్ సులోచన, ఏఎన్ఎం రాజమణి, అంగన్వాడీ టీచర్ నవనీత, ఆశా కార్యకర్తలు వనిత, రేణుక, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను సక్సెస్ చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



విజన్ ఆంధ్ర కరీంనగర్ ఏప్రిల్18

ఈనెల 20వ తేదీ సోమవారం రోజున కాటారం లో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టులను సందర్శిస్తారని తెలిపారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గత బీఆర్ఎస్ పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టును కుప్ప కూల్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారనీ, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలకుల తప్పులను సరిదిద్దుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించిందనీ, ఇందులో భాగంగానే మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. ఆ తర్వాత కాటారం మండలం నస్తురిపల్లి గ్రామంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ముఖ్యమంత్రి రైతు సోదరుల కోసం రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కరీంనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు కార్యకర్తలు అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాజేందర్ రావు కోరారు. 200 వాహనాల ద్వారా కార్యకర్తలు నాయకులను తరలించేందుకు సమాయత్తమవుతున్నట్లు రాజేందర్ రావు పేర్కొన్నారు

విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
ఆదివారం, 19.04. 2026



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం!

మల్యాల, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):

మహిళ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ, బీజేపీ శ్రేణులు మల్యాల అంగడి బజార్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. మహిళా సాధికారత అంటూ ప్రగల్భాలు పలికే కాంగ్రెస్, చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును అడ్డుకొని మహిళా లోకాన్ని అవమానించిందని మండిపడ్డారు. ప్రధాని మోడీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉంటే, 'ఇండియా' కూటమి మాత్రం అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. మహిళా శక్తి దెబ్బకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, పిల్లి రాజశేఖర్, బొబ్బిలి వెంకటస్వామి, గొల్లపల్లి సర్పంచ్ నడిపి మల్లేశం, బీజేవైఎం అధ్యక్షుడు గౌతమ్, కోన శ్రీను, టైటస్, నీలం రవి, కిసాన్, ఆనందం, రమేష్, సందీప్, మధు, పరశురామ్, సాగర్, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన శిక్షణ: రెండు దశల్లో సర్వేకు సిద్ధం.



మల్యాల, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):

మల్యాల మండల వ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ కోసం నిర్వహించనున్న ఇంటింటి సర్వేకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మండల కేంద్రంలోని ఒక పాఠశాలలో శనివారం నాడు జనగణనను చేపట్టే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల రెవెన్యూ అధికారి కిరణ్ మాట్లాడుతూ.. జనాభా లెక్కల సేకరణను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సర్వే రెండు దశల్లో జరుగుతుందని ఆయన వివరించారు. ?ఇళ్ల జాబితా తయారీ, జనాభా లెక్కల సేకరణ, ?సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ఇందుకోసం నియమించబడిన ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సర్వే చేసే విధానం, ఫారాలను నింపే ప్రక్రియపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎన్యూమరేటర్లు మరియు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లు కేంద్రాల ప్రారంభం

**పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్-18(విజన్ ఆంధ్ర)

పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం, ఓదెల మండలం పోత్కపల్లి గ్రామాలలో శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గతంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాకు రూ. 2,400 మద్దతు ధర నిర్ణయించిందని వెల్లడించారు. రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, శ్రీరాంపూర్, ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు తదితరులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో



విజన్ ఆంధ్ర, జమ్మికుంట ( ఏప్రిల్ 18)

పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ 33% బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షాలు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకోవాడాన్ని నిరసిస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేసి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరవేన రమేష్ యాదవ్, నిరుపరాణి, కేస స్వరూప గార్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు నిన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటై బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి మహిళలపై రాహుల్ గాంధీకి ఉన్న సామాజిక వివక్ష చూపించి, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో వివక్ష చూపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటై పోయిందని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం యూపిఏ కూటమికి సిగ్గుచేటు అని తెలిపారు, ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకొని తమ నిరసన తెలపడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు, ఏది ఏమైనా నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లును రానున్న రోజుల్లో అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కనుమల గణపతి మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ సీనియర్ నాయకులు టంగుటూరు రాజ్ కుమార్ రాచపల్లి ప్రశాంత్, ఈశ్వర్, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తదితరులు పాల్గొన్నారు

# డయాలసిస్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

జమ్మికుంట విజన్ ఆంధ్ర ( ఏప్రిల్ 18).

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంజూరైన డయాలసిస్ కేంద్ర ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం లో డయాలసిస్ కు అవసరమైన మౌలిక సదుపాయాలు పడకలు,తగినంత స్థలం,గదులు, తాగునీటి సౌకర్యం పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల కిడ్నీ రోగులకు ఊరట దక్కడంతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దగ్గరలోనే డయాలసిస్ చేయించుకోవచ్చు అన్నారు. అలాగే పరిశీలన లో భాగంగా లేబర్ రూమును,వార్డులను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ కృష్ణ ప్రసాద్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంటలో డయాలసిస్ ఏర్పాటును పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
ఆదివారం, 19.04. 2026

## పోషణ పక్వాడ సమావేశం...



కోరుట్ల, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)

కోరుట్ల పట్టణంలో 23వ వార్డు వేసుకొని గుట్ట అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, తల్లులతో పోషన్ పక్వాడ సమావేశము ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ మాట్లాడుతూ స్థానికంగా రోజు దొరికే వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. అలాగే అంగన్వాడి సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం యొక్క విలువ తెలుపుతూ బాలామృతం పిల్లల మేధస్సు అభివృద్ధికి ఉపయోగపడుతుందని, వివిధ రకాల పండ్లు, కూరగాయల ఉపయోగాల గురించి వివరించారు. అలాగే ప్రీ స్కూల్ యొక్క విశిష్టత గురించి కూడా తెలపడం జరిగింది. పిల్లల ఎదుగుదల, టీకాల గురించి డాక్టర్ రమ్య అవగాహన కల్పించారు. తర్వాత గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు సామూహిక అన్నప్రాసన నిర్వహించారు. తర్వాత పోషణ పక్వాడాలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, సూపర్వైజర్ అనిత, డాక్టర్ రమ్య, ఏఎన్ఎం బాలమణి, ప్రాథమిక పాఠశాల స్కూలు హెచ్ఎం అజయ్, అంగన్వాడి టీచర్ బి.రజిత, ఆయా పర్వీన్, వార్డులోని ముఖ్య అతిథులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయల వేలం



విజన్ ఆంధ్ర : చిగురుమామిడి :

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలోని చారిత్రక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకొనుటకు ప్రోగు చేసుకొనుటకు శనివారం వేలం పాట నిర్వహించారు. ఆలయ నిర్వహణాధికారి కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చొల్లేటి శంకరయ్య ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ పాము సత్యనారాయణ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో జాతర బ్రహ్మోత్సవాల మాసం రోజులపాటు కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కును హుజురాబాద్ కు చెందిన మోట పోతుల రాకేష్ 45,100 రూపాయలకు దక్కించుకున్నారు. అలాగే కొబ్బరికాయ వక్కలు ప్రోగు చేసుకునే హక్కును 8వేల ఒక వందకు దక్కించుకున్నారని ఆలయ ఈవో రాజ్ కుమార్ తెలిపారు. బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 27నుండి మే 5వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో రాజ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య లు వివరించారు. బ్రహ్మోత్సవాలను గతంలో కంటే ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసా చార్యులు, ఆలయ ధర్మకర్తలు గందె రాజయ్య, జీల సంపత్, శేషం నరసింహాచార్యులు, ఎనగందుల శారద, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక తరగతుల నిర్వహణ



**విజన్ ఆంధ్ర : చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్పెషల్ టైం టేబుల్ తో కూడిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేశామని విద్యార్థులు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సప్లమెంటరీ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని కోరారు.

## ఫేస్ అటెండెన్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముదిమాణిక్యం రెండవ స్థానం

**ఫీల్డ్ అసిస్టెంట్ ను అభినందించిన అధికారులు**



విజన్ ఆంధ్ర : చిగురుమామిడి :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ ప్రజలకు ముఖ్యంగా పేదలకు అనేక ప్రయోజనాలను కల్పిస్తుంది. గ్రామాల్లోని పని లేని సమయాల్లో ఉపాధి ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుంది. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది, రోడ్లు, చెరువుల పునరుద్ధరణ, మొక్కలు నాటడం, గ్రామల అభివృద్ధికి, వెన్నెముకగా మారింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా వచ్చిన ఫేస్ అటెండెన్స్ లో ద్వితీయ స్థానం లో నిలిచింది. దీని కోసం ఎంతగానో శ్రమించి ప్రజలకు ఎల్లప్పుడూ ఉపాధి కల్పిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పచ్చిమట్ల మధుసూదన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ నేడు పేదలకు వస్తున్న ప్రభుత్వ ఫలాలు అన్ని జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారానే అందుతున్నాయని, అన్నారు. గత 20 సంవత్సరాలుగా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నానని అనునిత్యం గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ద్వితీయ స్థానం కాకుండా మొదటి స్థానం గురించి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ప్రాజెక్టు డైరెక్టర్, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, హెచ్ఆర్ మేనేజర్, జిల్లాలోని ఇతర ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ హైవే--63 భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ

**ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**



జగిత్యాల జిల్లా ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర జిల్లా ):

శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం లోని పోరండ్ల గ్రామ పరిధిలోని నేషనల్ హైవే--63 (ఎన్‌హెచ్-63) వద్ద భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి. ఎస్ లత మాట్లాడుతూ ప్రత్యక్షంగా స్థలాన్ని సందర్శించి, సంబంధిత భూసమస్యలు, సరిహద్దులు మరియు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. స్థానిక రైతులు మరియు భూ యజమానుల నుండి అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూ రికార్డుల సరిదిద్దడం, అవసరమైన ధృవపత్రాల జారీ, మరియు చట్టబద్ధమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించి, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా సేవలు అందించడానికి చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ పరిశీలనలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

## భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలిశ్రీధర్**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 18.

మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ దాని కూటమి తమ మహిళా వ్యతిరేక ఆలోచనా ధోరణిని మరోసారి బయటపెట్టుకున్నాయి. ముప్పై ఏళ్ల పాటు మహిళా రిజర్వేషన్లను అడ్డుకున్నారు. ఆ తర్వాత దీన్నిపరిహాసం చేశారు. ఈరోజు ఏకంగా దీన్ని నిలిపివేశారు. ఇది రాజకీయం కాదు.. మహిళలు సాధికారత సాధిస్తారనే భయం! మహిళలు అధికార పీఠాలను అధిరోహిస్తుంటే రాహుల్ గాంధీకి, ఆయన మిత్రపక్షాలకు ఎందుకు అంత భయం? మహిళలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడటమే తప్ప, వారిని చట్టసభల ప్రతినిధులుగా చూడటం కాంగ్రెస్‌కి ఇష్టం లేదా? మన తల్లులు, అక్క - చెల్లెళ్లు, ఆడబిడ్డలు, కూతుర్లకు.. సాధికారత కల్పించే ఒక బిల్లు వీగిపోతుంటే, సంబరాలు చేసుకోవడం కంటే సిగ్గుచేటు మరొకటి లేదు. పార్లమెంటు లోపల వారు కొట్టిన చప్పట్లు భారతదేశంలోని ప్రతి మహిళను అవమానించడమే. మహిళలకు అధికారం ఉండకూడదని, వారికి ప్రాతినిధ్యం దక్కకూడదని కాంగ్రెస్ బలంగా కోరుకుంటుంది. మహిళాసాధికారత కాదు వారిని నియంత్రించడమే కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు

## జనగనణ ట్రైనింగ్ సమయాన్ని మార్చాలని విజ్ఞప్తి..

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 18:

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణలో భాగంగా జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో సూపర్వైజర్స్, ఎనీమరేటర్లకు ట్రైనింగ్ సమయాన్ని మార్చాలని ఉపాధ్యాయులు శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జన గణనలో భాగంగా అందులో పాల్గొంటున్న సూపర్వైజర్ అనిమరేటర్లకు అత్యంత వేసవి వాతావరణ తీవ్రత దృశ్య ట్రైనింగ్ సమయాన్ని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించాలని స్థానిక తహసిల్దార్ టి శ్రీనివాస్, మండల విద్యాధికారికి దామోదర్ రెడ్డి కోరుతూ ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోకిల కృష్ణ, అంబటి భూమేశ్వర్, జంగగంగాధర్, సంధి శ్రీనివాసరెడ్డి, భాగ్యలక్ష్మి, సుధాకర్, పుప్పాల రాజేందర్,మొలుగురి నరేష్, దేశరాజు రాజేష్, రాజశేఖర్,గణేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లి పిల్లల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పోషకాహారం పంపిణీ



**- వేంకట్రావుపేట సర్పంచ్ కనుముల వేంకటేష్**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 18:

మండలంలోని వేంకట్రావుపేట అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో వచ్చిన గర్భిణీ బాలింతలకు బాలామృతం కోడిగుడ్లు పోషకాహారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనుమూల వెంకటేష్ మాట్లాడుతూ.. ఐసిడిఎస్ ద్వారా సరఫరా చేస్తున్న నిత్యవసర సరుకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలు గర్భిణీ స్త్రీలు సమతుల్య ఆహారం తీసుకున్నట్లయితే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్య కరంగా ఉంటారని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి.ఆరోగ్య కార్యకర్త కోమల. కార్యదర్శి సురేష్ . అంగన్వాడి టీచర్స్ వై సంధ్యారాణి. తోట జమున పద్మ నాయకులు బైన ప్రశాంత్. ఆశ కార్యకర్తలు రాణి. రమ. పిల్లలు తల్లులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం లు ప్రారంభం

**- సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 18:

వేసవి కాలం రాగానే భానుడి భగభగలకు ప్రజలు, బాటసారులు, ప్రయాణికులు అల్లాడిపోతుంటారు. దాహార్తిని తీర్చేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో బాధ్యతాయుతంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము అని సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలి వద్ద, కొత్త బస్ స్టాండ్ లో రెండు చలి వేంద్రములు పాలక వర్గం ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..వడదెబ్బ బారిన పడకుండా చలివేంద్రాల ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీ సేవా దృక్పథాన్ని చాటింది అని పలువురు ప్రయాణీకులు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సోమరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి, బిల్ కలెక్టర్ జగన్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్, అరికుప్పల చిన్న రాజం, ఏనుగు లక్ష్మి, కదుర్క లక్ష్మి –రాజేందర్, శనిగారపు నరేష్, మహమ్మద్ షబ్బీర్,ముత్యాల గంగా రాజం,కాషవత్తుల గంగా రెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఉయ్యాల లక్ష్మణ్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

**-నిర్దేశించిన ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 18:

ఉపాధి హామీ పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి,నిర్దేశించిన ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోవాలిజిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో మరిన్ని కూలీలను ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పనుల అందుబాటును పెంచాలని ఆదేశించారు. పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. పనుల ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని అన్నారు.కూలీల హాజరు నమోదు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మస్టర్ రోల్స్ లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనుల తీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఉపాధి హామీ పనులలో మహిళలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.ప్రతి పనిని ఫోటో క్యాప్చరింగ్ ద్వారా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ లో నమోదు చేయాలని చెప్పారు. జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకమని పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు.పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వేసవి కాలం అయినందున ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని, షేడ్ నెట్ లు తగిన నీడ, త్రాగు నీరు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స మరియు తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, డిఆర్డిఓ రఘువరన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జగదీశ్, ఏపిఏ లు, ఈసీ లు, టీఏ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు “భేష్”



**ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 18:

మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంచి నీరు, విద్యుచ్ఛక్తి, విశాలమైన తరగతి గదులు, గ్రంథాలయం, అర్హత గల విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు, అనుభవజ్ఞులైన ఉపన్యాసకులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని,అందువల్ల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెంటనే చేరాలని ఆ కళాశాల శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు . మల్లాపూర్ మండలంలోని రాఘవపేట, సిర్ పూర్ గ్రామాలలో “దోస్త్” అడ్మిషన్ల కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, వొకేషనల్,ఓపెన్ ఇంటర్ లలో ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రావాలని,వారికి ఆన్లైన్ లో కళాశాలలోనే రిజిస్ట్రేషన్ లు చేస్తామని విద్యార్థులకు సూచించారు. మొదటి దశలో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు 200 రూపాయల ఛార్జీని వసూలు చేస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అందువల్ల విద్యార్థులు అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్ లు చేసుకోవటానికి అధిక సంఖ్యలో తరలి రావాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు. అనంతరం రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థలలోనే విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని, అందువల్ల విద్యార్థులను ప్రభుత్వ విద్యా సంస్థలలో చేర్పిస్తామని సర్పంచ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.ఈ అడ్మిషన్ ల ప్రచార కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు అంజయ్య, సత్యశోధన్ లతో పాటు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్ , గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పూర్వ విద్యార్థులు విజయ్, నరేందర్,శేఖర్,రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు